# సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బాన్సువాడ డిసెంబర్ 26 ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 98వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బాన్సువాడ పట్టణములోని సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి దుబాస్ రాములు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో ఆవిర్భవించిందని ఆయన తెలిపారు ఆనాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా, సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ, వలస పాలనను వ్యతిరేకిస్తూ, భారతదేశ స్వతంత్ర ఉద్యమం పోరాటంలో సిపిఐ కీలకపాత్ర చేయడం జరిగిందని అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు సిపిఐ పార్టీ కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయ బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు వారి హక్కుల కొరకు వారి సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాటం చేసే పార్టీ సిపిఐ అని ఆయన తెలియజేశారు. పేద ప్రజలు ఉన్నంతవరకు ఎర్ర జెండా ఉంటుందని, ఎర్రజెండా పోరాటాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ జెండావిష్కరణలో ఏఐటీయూసీ డివిజన్ కన్వీనర్ డి శంకర్, ఎల్ విట్టల్,గంగాధర్,హనుమాన్లు, వల్లెపు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల దీక్షకు టిడిపి మద్దతు



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారంతో ఎనిమిది రోజులకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష లో బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగారెడ్డి, న్యాయవాదులు అజయ్, గంగాధర్ గౌడ్, లక్ష్మణ్, పి.శంకర్, న్యాయవాది గుమస్తాలు మల్లికార్జున్, చరణ్ లు కూర్చున్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి పాల్గొని నిరాహార దీక్ష చేస్తున్న వారికి పూలమాలలు వేసి, తమ మద్దతును తెలుపుతూ దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు చేపట్టిన ఉద్యమం సహేతుకమేనని అన్నారు. అన్ని రాజకీయ పక్షాలను, విద్యార్థి సంఘాలను, ఉద్యోగ, వ్యాపార సంఘాలను కలుపుకొని కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. బోధన్ కంటే చిన్న ప్రాంతాలను ప్రత్యేక జిల్లాలుగా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. బోధన్ కు జిల్లా కేంద్రానికి కావలసిన మౌలిక వసతులు, సదుపాయాలు, భూ వసతి ఉన్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి సచిన్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజా ఫయాజుద్దీన్, సీనియర్ పాత్రికేయులు గంగా ప్రసాద్ అప్ప, అబ్దుల్ బాసిద్ తదితరులు దీక్షను సందర్శించి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సిహెచ్ హనుమంతరావు, నాయక్ సాయిలు, అడ్లూరి శ్రీనివాస్, దత్తాత్రి కులకర్ణి, శంకర్, న్యాయవాది గుమస్తాల సంఘం అధ్యక్షులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం నేటి సమాజంలో ఎంతో అవసరం

### డి.ఎస్.పి జగన్నాథ్ రెడ్డి



**బాన్సువాడ రురల్ డిసెంబర్ 26**

**ప్రభాతావార్త**

రక్తదానం నేటి సమాజంలో ఎంతో అవసరమని సోమవారం బాన్సువాడ డి.ఎస్.పి జగన్నాథ్ రెడ్డి తెలిపారు. ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ఏఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులకు స్థానిక డి.ఎస్.పి జగన్నాథ్ రెడ్డి చేతులమీదుగా ప్రశంస పత్రాలు ఏ ఎస్ ఆర్ సబ్యులకు అందచేసి అయ్యల సంతోష్ %ూూ=% ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ రక్తదానం నేటి సమాజంలో ఎంతో ఆవశ్యక%శీ% అని ప్రతి ఒక్కరు రక్త దానం చేయడంలో ముందుండాలని,ప్రాణాపాయ స్థితిలో రక్తం ఎందరో ప్రాణాలను నిలబెడుతుందని మానవత్వంను చాటుకోవాలని ,ఇలాగే ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు మరిన్ని సేవ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్. అయ్యల సంతోష్, ఫౌండేషన్, కార్యనిర్వాహక అధ్యక్షులు గైని రాజశేఖర్ ,,ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,సభ్యులు దుర్యోధన శ్రీకాంత్, జ్ఞానేందర్,లక్ష్మణ్,గణేష్,మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## మండల కారోబార్ల నూతన కార్యవర్గం ఎన్నిక



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండల గ్రామపంచాయతీ కారోబార్ల నూతన కార్యవర్గాన్ని సోమవారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా ఎర్రోళ్ల లక్ష్మణ్( బాగెర్తిపల్లి) గౌరవ అధ్యక్షునిగా పిట్ల యాదగిరి( పెద్ద మల్లారెడ్డి) ఉపాధ్యక్షుడిగా కాముని చంద్రశేఖర్ (జంగంపల్లి) కార్యదర్శిగా మనీ( మల్లు పల్లి) ప్రధాన కార్యదర్శిగా తిరుమల్ రావు (కాచాపూర్) కోశాధికారిగా స్వామి( బస్వాపూర్) సలహాదారునిగా పండరి (తిప్పాపూర్) శ్రీకాంత్ (కంచర్ల) ప్రచార కార్యదర్శిగా బాబు( అంతంపల్లి) కార్యవర్గ సభ్యులుగా వెంకటేష్ (ఇసన్నపల్లి) నర్సింలు (అయ్యవారిపల్లి) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎర్రజెండా పేదల పక్షాన నిలబడుతుంది




**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

ఎర్రజెండా పేద ప్రజల పక్షాన పోరాడుతుందని సీపీఐ బోధన్ నియోజకవర్గ కార్యదర్శి షేక్ బాబు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 97 సం.లు పూర్తి చేసుకుని 98వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా బోధన్ నియోజకవర్గంలోని మందర్నా, పంట క్యాంపు, పంటఖుర్దు గ్రామాలలో, బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్, అంబేద్కర్ చౌరస్తాలలో ఎర్ర జెండాల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా షేక్ బాబు మాట్లాడుతూ కాన్పూరు పట్టణంలో పిసి జోషి నాయకత్వాన 1925 లో పార్టీ పురుడుపోసుకోవడం జరిగిందని తెలిపారు. స్వాతంత్య సమరం నుండి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వరకు నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. భూసంస్కరణలు, బంజరు భూములు, అటవి బంజరు భూములు, కార్మిక హక్కులు, ఉపాధి హామీ చట్టాల కొరకు పోరాడి సాధించుకున్న చరిత్ర కమ్యూనిస్టులదని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దున్నే వానికి భూమి కావాలని గొంతెత్తి ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా, దొరా కాల్మొక్కుతా అనే పదాన్ని వ్యతిరేకించి, నాలుగు వేల ఐదు వందల కమ్యూనిస్టుల ప్రాణాలను బలి ఇచ్చి పది వేల గ్రామాలను నిజాం సర్కార్ నుండి విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచి ఇచ్చిన ఘనత పార్టీదన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత సాధించుకున్న కార్మిక చట్టాలు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసి దేశాన్ని దివాళా తీసి, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచి, ప్రశ్నించే గొంతుకలపై కేంద్ర ప్రభుత్వం ఈడీ, సిబిఐలతో అనగదొక్కుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. తిప్పికొట్టడానికి కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్య గణతంత్ర మేధావులు, మానవ హక్కులు, దళిత, వెనుకబడిన వారు ఒకే వేదికపైకి రావాల్సిన ఆవశ్యకత ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌస్, రఫత్ బేగ్, సలీం, సాంబయ్య, శ్రీను, పాషా, యాదగిరి, వినోద్, సుధాకర్, అహ్మద్ హుస్సేన్, షాదుల్, లచ్చుంబాయి, అనిషా, అశోక్, సాయిలు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాటం



**మాక్లూర్ ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ 98వ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు మాక్లూర్ మండల కేంద్రంలో మండల కార్యదర్శి నాగం సాయిలు జెండాను ఎగురవేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమలాపురం రాజన్న మాట్లాడుతూ పార్టీ బ్యాంకుల జాతీయ కరణ పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా ఎన్నో సమరశీల పోరాటాలు నడిపిందని గుర్తు చేస్తూ దాని ఉరవడిని ఇంకా కొనసాగిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరంతరం పోరాడినప్పుడే ప్రజల యొక్క ఆకాంక్షలను నెరవేరుస్తాయని తెలిపారు. కేంద్రంలోనున్న మతోన్మాద ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోపాల్ మండల కార్యదర్శి మేకల సాయిలు, మోపాల్ మండల నాయకులు రొట్ట బాలన్న,మాక్లూర్ గ్రామ సిపిఐ కార్యకర్తలు సుశీల బాబాయ్, అక్క రాకేష్, ఎస్కె హైమద్,రాములు మొదలగువారు పాల్గొన్నారు.

## రేపు మహాపడి పూజ

**మాక్లూర్ ప్రభాతవార్త**

మాక్లూర్ మనిక్ బండర్ జీవని విల్లాస్ లో గడ్డం సాగర్ స్వగృహంలో అష్ట అనిల్ గురు స్వామి ఆధ్వర్యంలో బుధవారం 28 తేదీ ఉదయం 10 గంటల నుంచి అయ్యప్ప మహపడి పూజ నిర్వహిస్తున్నట్లు సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లో స్వాములు,మహారాష్ట్రలోని ధర్మబాద్ గురు స్వాముల బృందం విచేస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్య లో విచ్చేసి అయ్యప్ప ఆశీర్వాదాలు పొందాలని కోరారు.

## ఎన్‌సిడి కిట్‌ల అందజేత



**సిరికొండ,ప్రభాతవార్త 26**

మండల కేంద్రంలో సోమవారం రోజు స్థానిక సర్పంచ్ యెన్నం రాజారెడ్డి ఆధ్వర్యంలో బిపి,షుగర్ ఉన్న వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ఎన్ సిడి కిట్ లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి చాలా రకాల ఆరోగ్య పథకాలు ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఎన్సిడి కిట్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అదనపు పీపీని సత్కరించిన బెల్లాల్ గ్రామస్థులు



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం ఇంచార్జి సర్పంచ్ రమావత్ రాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు అదనపు పీపీ సమ్మయ్య కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి సర్పంచ్ రమావత్ రాజు మాట్లాడుతూ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మా గ్రామానికి చెందిన సమ్మయ్య నియమితులైనందుకు గ్రామస్థులందరికి గౌరవంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అదనపు పీపీ సమ్మయ్య ముందు ముందు మరెన్నో పదోన్నతులు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బుర్రి లక్ష్మణ్, శ్రీనివాస్, రాజేందర్, సంజీవ్, రాజా గౌడ్, రాము, ప్రసాద్, టి.రాము, బీ లింగం, హైమద్, వసంత్,బీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో అన్న పూజ



**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివ మందిరంలో సోమవారం పురస్కరించుకుని పిఆరిటయు జిల్లా మాజీ అధ్యక్షులు ఇల్టెపు శంకర్, వారి కుటుంబ సభ్యులు ఆలయంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. స్వామి వారిని విశేషంగా అలంకరించి, అన్న పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## పోలీసుల అదుపులో అనుమానితులు

**రెంజల్ ప్రభాతవార్డ డిసెంబర్ 26 :**

రెంజల్ మండల కేంద్రంలో వృద్ధ దంపతులపై దాడికి పాల్పడి, నగలను దోచుకెళ్లిన సంఘటన పాఠకులకు విధితమే. సోమవారం వృద్ధ దంపతులకు పై దాడికి పాల్పడి, బంగారాన్ని అపారించిన కేసులో గ్రామానికి చెందిన పలువురు అనుమానితులను పోలీసుల అదుపులో తీసుకొని, విచారణ చేపడుతున్నట్లు సమాచారం.



# 'మత్తు'లో అబ్కారి శాఖ..?

- ◆నియోజక వర్గ పరిధిలోనే 20కు పైగా దాబాలు
- ◆రాత్రి పగలు తేడాలేకుండా అమ్మకాలు
- ◆ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు
- ◆తూతూ మంత్రంగా తనిఖీలు






**బిచ్కుంద, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లో మద్నూర్ మండలం సలబత్పూర్ నుండి నిజాంసాగర్ మండలం నర్సింగ్ రావు పల్లి చౌరస్తా వరకు దాదాపు 20 నుండి 25 ధాబాలలో ప్రతిరోజు మద్యం విక్రయం లేనిదే కనీసం వ్యాపారం చేసే పరిస్థితి కూడా లేదు మద్యం వల్లనే ధాభాల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగు తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. రహదారులపై దూర ప్రయాణాలు చేసేవారికి ఆకలి తీర్చేందుకు ధాబాలను ఏర్పాటు చేసుకొని, ఆకలి తో పాటు దప్పికను (మద్యం) కూడా తీర్చేల అధికారుల అండ దండలతో నిత్యం పగలు రాత్రి తేడా లేకుండా కళకళ లాడుతున్నాయి. ఇటీవల జాతీయ రహదారిపై ఎన్నో ప్రమాదాలు జరు గుతున్నప్పటికిని జాతీయ రహదారుల వెంట కేంద్ర ప్రభుత్వం 2018 లోని మద్య నిషేధాన్ని ప్రకటించి ధాభ ల వెంట వైన్సులు గాని బార్ అండ్ రెస్టారెంట్లు గాని నిర్వహించకూడదని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది. దీన్ని అధుననుగా తీసుకున్న కొంతమంది దాబా ల యజమానులు తమ ధాబా లోనే యదేచ్ఛగా మద్యాన్ని విక్రయిస్తూ వ్యాపారాన్ని సొమ్ము చేసుకుంటున్నారని, అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు గుసగుస లాడు కుంటున్నారు. అదేవిధంగా ఏదైనా ఘటన జరిగిన తరవాత సంబంధిత అధికారులు తుతూ మంత్రంగా అబ్కారి అధికారులు వచ్చి తనిఖీలు నిర్వహించడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైన హైవే పైన కొనసాగుతున్నటువంటి మద్యం విక్రయాల దాబాలపై చర్యలు తీసుకొని ప్రమాదాల నివారణకు సహకరించాలని చుట్టుపక్కల గ్రామస్థులు, ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

# మంత్రిపై అవాకులు చవాకులు వాగితే ఊరుకోం

## సునీల్ రెడ్డిని హెచ్చరించిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రభాతవార్త మోర్తాడ్ డిసెంబర్ 26**

ఉసరివెల్లి లాగా పార్టీలు మారుస్తూ పదవులే లక్ష్యంగా ఉన్న నీవు నియోజకవర్గం ను అభివృద్ధి లో ముందు ఉంచుతున్న మంత్రిపై అవాకులు చావాకులు వాగితే ఇక ఊరుకునే ప్రసక్తి లేదని ఎంపీపీ శివలింగు శ్రీనివాస్, %ఓజ్ష% బద్దం రవి, %ఎతీం% మండల అధ్యక్షులు కల్లెడ ఎలియా లు అన్నారు. సోమవారం మోర్తాడ్ లోని %ఎతీం% కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. చిల్లరగాళ్ళను వెంటేసుకుని చిల్లర రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పాలెం గ్రామంలో అభివృద్ధి పనుల శకుస్థాపనకు వచ్చిన మంత్రి పైకి తాగిన వ్యక్తిని పంపి అభివృద్ధి ని అడ్డుకునే విదంగా చేయడం అదే వ్యక్తి ని పరామర్శించటం ఎందుకని ప్రశ్నించారు. అది కూడా కాంగ్రెస్ కు చెందిన వ్యక్తి ని పరామర్శించడం, దాడి జరగకున్న దాడి జరిగింది అని సృష్టించదుమెంటని ప్రశ్నించారు. మంత్రి గారు నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గం లో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుపోయి, అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ఊసరవెల్లి లాగా పార్టీలు మారుస్తూ పదవులే లక్ష్యంగా ఉన్న నీవు నియోజకవర్గం ను అభివృద్ధి లో ముందు ఉంచుతున్న మంత్రి పై అవాకులు చావాకులు వాగితే ఇక ఊరుకునే ప్రసక్తి లేదని ఎంపీపీ శివలింగు శ్రీనివాస్, %ఓజ్ష% బద్దం రవి, %ఎతీం% మండల అధ్యక్షులు కల్లెడ ఎలియా లు అన్నారు. సోమవారం మోర్తాడ్ లోని %ఎతీం% కార్యాలయం లో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. చిల్లరగాళ్ళను వెంటేసుకుని చిల్లర రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పాలెం గ్రామంలో అభివృద్ధి పనుల శకుస్థాపనకు వచ్చిన మంత్రి పైకి తాగిన వ్యక్తిని పంపి అభివృద్ధి ని అడ్డుకునే విదంగా చేయడం అదే వ్యక్తి ని పరామర్శించటం ఎందుకని ప్రశ్నించారు. అది కూడా కాంగ్రెస్ కు చెందిన వ్యక్తి ని పరామర్శించడం, దాడి జరగకున్న దాడి జరిగింది అని సృష్టించదుమెంటని ప్రశ్నించారు. మంత్రి గారు నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుపోయి, అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని, మంత్రి గారిపై అవాకులు, చెవాకులు పేలిస్తే తగిన బుద్ధి చెపుతామని అన్నారు. మంత్రి నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి పనులతో మంత్రి పట్ల ప్రజల్లో పెరిగిన ఆధారాభిమానాలు చూసి ఓర్వలేక ఈ విధంగా చేస్తున్నావున్నది స్పష్టమవుతుంది. పాదయాత్ర ల పేరు తో ఒకరు పరామర్శలతో మరొకరు ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. మంత్రి నే అడ్డుకివాలని దాంతో నీ క్రేజ్ పెరుగుతుంది అని చిల్లర సూచనలు ఇచ్చే వారి మాటలు నమ్మితే, అదే పరిస్థితి నీకు ఎదురవుతుందని అన్నారు. గ్రామం లోకి అభివృద్ధి కార్యక్రమ పనులను ప్రారంభించడానికి మంత్రి గారు వస్తే గౌరవించలేగాని తాగి కార్యక్రమానికి అడ్డు వచ్చి న్యూసెన్స్ చేయకుండా ఏదైనా సమస్య ఉంటే అడిగే పద్ధతి ఉంటుంది అని అన్నారు, న్యూసెన్స్ చేసిన వ్యక్తి పై %దీూ% నాయకులు ఎవరు దాడి చేయలేదని, చేసె అవసరం కూడా లేదని అన్నారు. సునీల్ రెడ్డి కాంగ్రెస్ కు చెందిన వ్యక్తి ఇంటికి పోయి పరామర్శించడమెంటి? దీన్ని బట్టి సునిల్ రెడ్డి ఎలాంటి రాజకీయం చేస్తున్నాడో ప్రజలకు అర్థం అవుతుందని,, అయన ఏపార్టీ లో ఉన్నాడో అతనికే అర్థం కాకా అనవసరంగా నిందలు మోపి బురదజల్లే రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. %దీతీం% ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులతో గ్రామాల్లో %ఎతీం% నాయకులు కార్యకర్తలు కాలర్ ఎగరేసుకునే పరిస్థితి ఉందని అన్నారు. అభివృద్ధి ని అడ్డుకునే ప్రయత్నం చేసిన చిల్లర రాజకీయాలు మానుకోకున్న ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఇట్టి కార్యక్రమం లో వైస్ ఎంపీపీ శ్రీనివాస్, పాలెం సర్పంచ్ సంతోష్, ఉపసర్పంచ్ రవి, %ూాజూ% చైర్మన్ అశోక్, %ఱజజదీ% డైరెక్టర్ మోత్కు భూమన్న, కమ్మరపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ పవన్, ఎంపీటీసీ రాజపాల్, %పీూ% అజీజ్, మాజీ ఎంపీటీసీ అశోక్, సోమా హన్మంత్,ఉపసర్పంచ్ గంగారెడ్డి, రమేష్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులు స్వాహా చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 26**

గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్లకు తెలియకుండా డిజిటల్ పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మాయం చేశారని వివిధ గ్రామాల సర్పంచులు ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 15 ఫైనాన్స్ ద్వారా వచ్చిన నిధులను మాయం చేశారని కామారెడ్డి జిల్లా సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో వివిధ గ్రామాల సర్పంచులు బండి రాజయ్య. సంజీవులు. గిరెడ్డి మహేందర్ రెడ్డి. సంగారెడ్డి. సాయిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సర్పంచ్ ఉప సర్పంచ్లకు 15 ఫైనాన్స్ క్రింద డిజిటల్ అకౌంట్స్ ఇవ్వడం జరిగిందని, సర్పంచ్, ఉప సర్పంచ్ సంబంధించిన డిజిటల్ కినీ సర్పంచులకు ఆరు నెలల నుండి ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డిజిటల్ అకౌంట్స్ నుండి సర్పంచ్, ఉప సర్పంచ్లకు తెలియకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి డిజిటల్ అకౌంట్ నుండి ఆదివారం సెలవు దినం అని చూడకుండా గ్రామపంచాయతీ నిధులను తీసుకోవడం జరిగిందని. కేంద్ర ప్రభుత్వం తమకు అందించిన15 ఫైనాన్స్ నుండి తీసుకున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. మా డబ్బులను ఎవరైతే అధికారులు తీసుకున్నారో వారి పైన కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా అధికారులకు తెలుపు తున్నామన్నారు. అవసరమైతే సుప్రీం హై కోర్టులను సంప్రదిస్తామని అన్నారు. 15 ఫైనాన్స్ డిజిటల్ కీనీ వెంటనే సర్పంచులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు,మంగళవారం ఎంపీడీవో, ఎంపిఓ, అధికారులకు వినతిపత్రం ఇస్తామని ,ఎల్లుండి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తామని, అప్పుడు కూడా తిరిగి ఇవ్వకపోతే కామారెడ్డి జిల్లా సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## చికిత్స కొరకు విరాళం అందజేసిన ఎస్సై

**రెంజల్ ప్రభతవార్తా డిసెంబర్ 26 :**

మండల కేంద్రంలో ఇటీవల వృద్ధా దంపతులపై దాడికి పాల్పడిన సంఘటనలో, ప్రాణాలతో కొట్టుమిట్లాడుతున్నటువంటి వృద్ధురాలు చికిత్స కొరకు రెంజల్ ఎస్ఐ పి.సాయన్న విరాళాలని అందజేశారు. హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో వృద్ధురాలు జల్లా శకుంతల చికిత్స పొందుతున్న సందర్భంగా ఆమె కు మెరుగైన చికిత్స అందించాలని ఆస్పత్రిలో తన సొంత డబ్బులు 15000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేసి, చికిత్సను అందించాలని వైద్యాధికారులకు ఎస్ఐ తెలిపారు.

## ధర్నాకు అధిక సంఖ్యలో తరలిరావాలి

**రెంజల్ ప్రభతవార్తా డిసెంబర్ 26 :**

భారతీయ జనతా పార్టీ తలపెట్టినటువంటి రైతు సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా నాయకులు మేక సంతోష్ అన్నారు. ఆయన ప్రకటనలో తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో దగాపడ్డ రైతన్నలకు మద్దతుగా రైతు రుణమాఫీ, ధరణి సమస్యలపై జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి మండలంలోని భాజపా నాయకులు, కార్యకర్తలు, మండల రైతు లు, అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

# యువత క్రీడల్లో ముందుండాలి



**ప్రభాతవార్త రుద్రూర్**

లైన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ భవాని ఆధ్వర్యంలో రుద్రూర్ లో షాట్ బౌండరీ క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ ఏసిపి కిరణ్ కుమార్,అతిథులుగా లైన్స్ జిల్లా ఒకటవ గవర్నర్ లైన్ లక్ష్మి, విచ్చేయడం జరిగింది.విన్నర్ గా గెలుపొందిన సాయి కిరణ్ గౌడ్ కు రూపాయలు 4444 ప్రైజ్ మనీ రన్నర్గా గెలుపొందిన అన్సార్ టీం కు రూపాయలు 2222 ప్రైజ్ మనీని అతిథుల చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఏసిపి కిరణ్ కుమార్ వారు కూడా క్రికెట్ ఆడి యువతకు ప్రోత్సాహాన్ని కల్పించారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడారంగంలో ముందుండాలని అప్పుడే మన దేశానికి ఒక మంచి పేరును సంపాదించే విధంగా వారు తయారవ్వాలని గెలుపొందిన విన్నర్ టీంకు రన్నర్ టీంకు శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించిన లైన్ శ్యాంసుందర్ పహాడే కుడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ యొక్క కార్యక్రమంలో లైన్స్ జిల్లా ఒకటవ గవర్నర్ లయన్ వి లక్ష్మి, ఇందూర్ విద్యాసంస్థల అధినేత కోడాలి కిషోర్, విద్యా వికాస్ జూనియర్ కాలేజ్ అధినేత వై శ్రీనివాస్, లైన్స్ జిఎంటి కోఆర్డినేటర్ లైన్ సూర్యనారాయణ,, రీజియన్ చైర్మన్స్ ఆదినారాయణ, లైన్ శ్రీనివాసరాజు, రుద్రూర్ క్లబ్ అధ్యక్షులు లైన్ శ్యాంసుందర్ పహాడే,భవాని క్లబ్ రీజన్ సెక్రటరీ లైన్ లంక రవి, రుద్రూర్ క్లబ్ సెక్రటరీ లయన్ ప్రవీణ్ కుమార్ ఆర్గనైజర్స్ జమీల్, శివ కుమార్లు 14 టీంల సభ్యులు ఇతర సభ్యులు పాలుగొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జీవన్ రెడ్డి



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

వెల్మల్ గ్రామంలో సి.ఎస్.ఐ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు. ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి ప్రేమ ,దయ, కరుణ ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని ఈ సందర్భంగా ప్రత్యేకంగా విశ్వాసులకు పాస్టర్ కృపాకర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే ఆసన్న గారి జీవన్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్యే వెంట బీ ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రత్యేకమైన పాటలు పాడుతూ విశ్వాసులు ఏసుక్రీస్తును ఆరాధించారు. క్రిస్మస్ ఆరాధనలో రెవ. బి కృపాకర్ పాస్టర్ చర్చి స్టువర్ట్ సతీష్, ప్రభాకర్ ,సంఘ పెద్దలు మట్ట అశోక్, కోట సదానందం తదితరులు పాల్గొని క్రిస్మస్ వేడుకలను ఘనముగా జరుపుకున్నారు.

## బాక్సర్ నిఖత్ జరీన్‌ను అభినందించిన మంత్రి



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం, ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ చేజిక్కించుకున్న నిజామాబాద్ బిడ్డ బాక్సర్ నిఖత్ జరీన్ తాజాగా మధ్యప్రదేశ్ బోపాల్‌లో జరిగిన 6వ జాతీయ ఎలైట్ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్ టైటిల్ నెగ్గడం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.సోమవారం జరిగిన తుదిపోరులో రైల్వేస్ (ఆర్ఎస్‌పిబి) బాక్సర్ అనామికతో తలపడి ఏకపక్ష విజయం నమోదు చేసింది. 50 కేజీల మహిళల ఫైనల్లో నిఖత్ 4–1 తో రైల్వేస్ బాక్సర్ అనామికపై గెలుపొందింది. పోరు ఆరంభం నుంచే వరుస పంచ్‌లతో విరుచుకుపడిన నిఖత్‌కు, అనామిక కనీస పోటీనివ్వలేకపోయింది. నిజామాబాద్ గడ్డ కీర్తి ప్రతిష్టలు,తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని చిరస్థాయిలో నిలిచిపోయేలా తన ప్రతిభను కనబరుస్తున్న నిఖత్ జరీన్‌కు మంత్రి వేముల శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ ఖ్యాతిని చాటాలని ఆకాంక్షించారు.

## నేడు బోధన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం

**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

బోధన్ ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ తో బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 8 రోజులు పూర్తి కావడం జరిగింది. ఉద్యమం ఉధృతం చేసే క్రమంలో భవిష్యత్తు కార్యాచరణ కోసం అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయలనే ఉద్దేశ్యంతో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు పట్టణంలోని కోర్టు సముదాయాల భవనం ముందు, దీక్ష శిబిరంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగారెడ్డి తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగ సంఘాలు, వ్యాపారస్తులు, పట్టణ వాసులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రమాదవశాత్తు యువకుని మృతి



**ఎడపల్లి, ప్రభాతావార్త**

ఎడపల్లి గ్రామానికి చెందిన మనీష్ గౌడ్ అనే యువకుడు మంగళపాడు ఎక్స్ రోడ్ వద్ద బైక్ నెంబర్ (%ూ16 జు%శ% 9443 )ప్రమాదవశాత్తు బండి అదుపుతప్పి డివైడర్ కు గుద్దు కోవడం వలన కింద పడటం వలన తలకు బలమైన గాయాలు కావడం తో స్థానికులు హాస్పిటల్ తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడని ఆసుపత్రిలో ధ్రువీకరించడం జరిగింది, ఇట్టి ప్రమాదంపై స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. ప్రమాదవశాత్తు బైకు నుండి కింద పడి మృతి చెందినాడు

## ధర్నాకు తరలిరావాలి

**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం చేపట్టే ధర్నా కు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని భారతీయ జనతా పార్టీ బోధన్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో దగా పడ్డ రైతన్నలకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ, ధరణి సమస్యలపై నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్, పాత కలెక్టర్ కార్యాలయం దగ్గర మంగళవారం ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## 52 కేసులు నమోదు

**కామారెడ్డి డిసెంబర్ 26 ప్రభాతవార్త**

ఈ ఏడాది జనవరి1 నుంచి డిసెంబర్ 26 వరకు నమోదు అయిన కేసులు వివరాలు ఆయన వెల్లడించారు. కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం 52 నాటు సారా తయారీ దారుల పై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. 6గురు బైండోవర్ ఉల్లంఘించిన వారిపై బ్రాంచి కేస్ లు నమోదు చేసినట్లు తెలిపారు. వీరిలో 2 ఇద్దరు జైలు శిక్ష అనుభవించినట్లు చెప్పారు. మరొకరు లక్ష రూపాయలు జరిమానా చెల్లించినట్లు పేర్కొన్నారు. అక్రమంగా కల్లు అమ్మినవారి పై 11 కేసులు నమోదు చేశామన్నారు. లైసెన్స్ ఉన్న కల్లు దుకాణాల నుంచి 75 కల్లు శాంపిళ్లను సేకరించి ల్యాబ్ కు పంపినట్లు చెప్పారు. కామారెడ్డి రైల్వే స్టేషన్ లో అక్రమ రవాణా చేస్తున్న 1600 కిలోల బెల్లంను రైల్వే పోలీస్ల సహాయంతో పట్టుకున్నట్లు వివరించారు. మొత్తం 5 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అక్రమంగా నాటు సారా తయారీ చేసినా ,రవాణా చేసినా, తయారీకి ముడిసరుకు అందించినా, కల్లులో ఎటువంటి మత్తు పదార్థాలు కలిపిన కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐపేర్కొన్నారు.

## గర్భిణీ స్త్రీకి రక్తదానం

**కామారెడ్డి డిసెంబర్ 26 ప్రభాతవార్త**

కామారెడ్డి పట్టణంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సవిత(26)అనే గర్భిణీ పేషంట్‌కి అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తమై ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా వారి కుటుంబ సభ్యులు లికామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితిలి నిర్వహకులను సంప్రదించడంతో భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన బురెంగారి ప్రవీణ్ గారి సహకారంతో వారికి కావాల్సిన ఏ పాజిటివ్ రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాతను జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్‌లి గార్లు అభినందిస్తు,అలాగే ఎవరికైనా ఎప్పుడైనా రక్తం అవసరం ఉంటే లి9666620006, 98486 87025లి నంబర్ లను సంప్రదించినట్లయితే వారికి సకాలంలో రక్తం అందజేయడం జరుగుతుంది అని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవందర్,వి టి ఠాకూర్ బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ యేసుగౌడ్, చందన్ లు పాల్గొనడం జరిగింది.

## ఎస్సీ కాలనీలో బోరు పూజ



**జుక్కల్ ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య ఉండటం వల్ల ఈరోజు సోమవారం ఎంపీపీ యశోద నీళ్ళు పటేల్ ఎస్సీ కాలనీలో బోరు పూజ చేశారు. ఈ సందర్భంగా యశోద నీళ్ళు పటేల్ మాట్లాడుతూ నీటి సమస్య ఉండకూడదని బోరు వేయిస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంపీపీ యశోద నీళ్ళు పటేల్ తో పాటు జుక్కల్ గ్రామ సర్పంచ్ రాములు సెట్, సురేష్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి

**ప్రభాతవార్త జుక్కల్**



కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టియాలని బిజెపి సీనియర్ నాయకులు ప్రశాంత్ పాటిల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ లో 2020 వా సంవత్సరం డబుల్ బెడ్ రూమ్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే భూమిపూజ చేశారు. కానీ రెండు సంవత్సరాలు పూర్తయిస్తున్న ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా ఆ స్థలంలో నిర్మించలేదు. అదేవిధంగా నిరుపేదలకు సొంత జాగా లేని కుటుంబాలు ఎందరో ఉన్నారని ప్రభుత్వం మాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టిస్తుందని ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారు. కాబట్టి వెంటనే జుక్కల్ మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించాలని లేదంటే ఈ సమస్యపై భారతీయ జనతా పార్టీ జూకల్ మండలం శాఖ తరపున రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంముటడిస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. జుక్కల్ మండల్ బిజెపి అధ్యక్షులు శివాజీ పటేల్, జనరల్ సెక్రెటరీ పవన్, వినోద్ గౌడ్, సీనియర్ నాయకులు ప్రశాంత్ పాటిల్, సంతోష్ రెడ్డి, మారుతి, లక్ష్మణ్, నాందేవ్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో నూతన బోరు తవ్వకం

**కామారెడ్డి డిసెంబర్ 25 (ప్రభాతవార్త**

ఈరోజు కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆరేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మౌలిక వసతిలో భాగంగా ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గారి సహకారంతో 15వ ఆర్థిక సంఘం నుండి తలమడ్ల గ్రామ ఎంపీటీసీ నిధుల నుండి ఒక లక్ష ఇరవై వేల రూపాయలతో పాఠశాలలో నూతన బోరు తవ్వకం చేయడం జరిగిందని తలమడ్ల గ్రామ ఎంపీటీసీ నర్మల రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అంకం శ్యామ్ రావు, బిఆర్ఎస్ నాయకులు మాలిస్ కమలాకర్ రావు, బిక్కాజి భూమన్న, చెవుల మాణిక్యం, గ్రామ సర్పంచ్ కొమ్ము యాదగిరి, ఇన్చార్జ్ ఉప సర్పంచ్ చాకలి బాలయ్య, వార్డు మెంబర్లు చెవుల సంతోష్, గ్రామస్తులు బిక్కాజి రాజు, అంకం సుధాకర్, బోరింగ్ కాడి రాములు, నర్మల సత్యం, రేస్ మై వెంకట్, చాకలి వెంకట్, నర్మల రాములు, జనని గంధయ్యా, వెంకం రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కేకుల పంపిణీ



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని ఎమ్మెల్యే షకీల్ అమెర్ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని చర్చిలకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ చేతుల మీదుగా కేకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ మైనారిటీ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు శంకర్ గౌడ్, కార్మిక విభాగం అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, సంజు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**నస్రుల్లాబాద్ డిసెంబర్ 25లి (ప్రభాతవార్తా)**

నస్రుల్లాబాద్ మండల పరిధిలోని బొమ్మందేవ్ పల్లి గ్రామంలో ఆదివారం రోజున క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు చర్చిలోని విద్యుత్ దీపాలతో అలంకరించారు. చర్చిలకు వచ్చిన భక్తులందరికీ క్రీస్తు సందేశానికి వివరించారు. ప్రజలందరికీ సుఖ సంతోషాలతో ఉంచాలని సందేశం ఇచ్చారు. క్రిస్మస్ .ఘనంగా జరుపుకున్నారు చర్చిలో ప్రత్యేకంగా ప్రార్థనలు పాటలతో తమ సంతోషానికి మేరీ క్రిస్మస్ ఈ ప్రత్యేకంగా పర్వదినం ప్రభుదేవైనా ఏసుక్రీస్తు సమాజానికి సేవ చేయటానికి గుర్తు క్రిస్మస్ గ్రీటింగ్ తో శుభాకాంక్షలు తెలిపారు. చర్చిలో ప్రత్యేకంగా ప్రార్థనలకు తోడు కేకు కట్ చేసి శుభాకాం తమ సంతోషానికి తోటి వారితో పంచుకుంటున్నారు. ఏసుక్రీస్తు జన్మదిన నికి క్రైస్తవులు ఘనంగా జరుపుకుంటున్నారు ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ తామస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం



**బిక్కనూర్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా పిలువబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ అభివృద్ధికి నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన నర్సింలు శకుంతల కుటుంబ సభ్యులు ఆదివారం 29,500 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషిచేసిన నర్సింలు కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజు పంతులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్ పేయ్ జన్మదిన వేడుకలు



**ముప్కాల్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో అటల్ బిహారీ వాజ్ పేయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ,పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గిరి స్వామి,ఎంపీటీసీ పద్మ, బీజేవైఎం చిలుక దినేష్,మైనార్టీ ప్రెసిడెంట్ మజీద్, సీనియర్ నాయకులు ముస్కు నర్సయ్య,మేక నర్సయ్య,దాసరి నర్సింగ్ దాస్, విక్రమ్, గోపీనాథ్, కుషాలుడు, అంజలి, రాధా కిషన్,నరసింహులు,శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.




## జాతీయ మహాసభలలో పాల్గొన్న భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు



**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**

ఉత్తరప్రదేశ్ లక్నోలో జరుగుతున్న భారతీయ విద్యార్థి మోర్చా దాని అనుబంధ సంఘాల జాతీయ మహాసభలలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బట్టు శ్రీధర్, వియం విఠల్ కామారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రసన్న కుమార్ యశ్వంత్ , యువ మోర్చా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెరుమాండ్ల బుల్లెట్ , ప్రభాకర్ యూనివర్సిటీ నాయకులు ఆర్బాస్ ఖాన్, మనోజ్,ప్రవీణ్, రాజు,మల్లేశం,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ జాతీయ మహాసభలలో 1 వ రోజు దేశానికి స్వతంత్ర వచ్చి 75 సంవత్సరల గడుస్తున్నా దేశంలో విద్యా వ్యవస్థ మరియు వెనకబడిన ఆదివాసీ ,నిరుద్యోగం గూర్చి చర్చా జరిగింది .2 వ రోజు నూతన విద్యా విధానం దాని పరిణామాలు విద్యా వ్యవస్థ లో ప్రైవేటైజేషన్ పై చర్చా జరుగుతుంది అని అన్నారు. నూతన విద్యా విధానం వల్ల ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ ములనివాసి విద్యార్థుకు విద్యాను దూరం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చదువుకు దూరం చేస్తున్నాయి అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి 8 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కనీసం కోటి ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు అంటే విద్యార్థులపై నిరుద్యోగులపై బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు బట్టి మనం అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సంస్థలైనటువంటి ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ రైల్వే ను కార్పొరేట్ అతని అంబానీలకు కట్టబెట్టి కోట్లది రూపాయలు అప్ప చెప్పడం జరిగిందన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**సిరికొండ,ప్రభాతవార్త 25**

మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం రోజున క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చర్చిలలో గీతాలు ఆలపించి,క్రీస్తు జననం,ప్రస్తుత కాలంలో మనుషుల జీవన శైలి,క్రీస్తు జన్మ రహస్యం తదితర అంశాల గురించి ఫాదర్ లు వివరించారు.అనంతరం పిల్లలకి క్రిస్మస్ కానుకలు అందజేశారు.

## స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి సన్మానం



**చందూర్ ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో మైనార్టీ సోదరులకు షాదీఖానా మంజూరు చేసినందుకు మరియు గతంలో స్మశాన వాటికకు సీసీ రోడ్డు, కాంపౌండ్ వాల్ తోపాటు వివిధ అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినందుకు చందూర్ జామా మసీదు కమిటీ ఆధ్వర్యంలో బాన్సువాడలోని తన నివాసములో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారికి మైనార్టీ సోదరులు ఆదివారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో చందూర్ గ్రామ సర్పంచ్ కర్లం సాయరెడ్డి, సొసైటీ చైర్మన్ మద్దూరి మాధవరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ప్యారం అశోక్, జామా మసీద్ అధ్యక్షులు షేక్ అహ్మద్, అర్షద్, అహ్మద్, ముజీబ్, నుశ్రాత్ ఖాన్, అజ్జు, రాజహ్మద్ జమాల్, ఫారూక్, రియాజ్, సిద్దిక్, అశ్వక్, యూసుఫ్, పాషా, జమాల్, షోయబ్, ముబీన్, షాదుల్లా, గౌస్, మన్నాన్, అహ్మద్, ఆసిఫ్ మాజీద్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## సుపరిపాలన దినోత్సవ వేడుకలు



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

మండలంలోని పెగడాపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి పురస్కరించుకుని మండలంలోని పెగడాపల్లి గ్రామంలోని కూడలిలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోశెట్టి ఆధ్వర్యంలో వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, సుపరిపాలన దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. అనంతరం బర్దిపూర్ గ్రామంలో కార్యకర్తలతో కలిసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల శక్తి కేంద్రం ఇంచార్జి గంగాధర్, బూత్ అధ్యక్షులు ఆకాష్ రెడ్డి, రవి, అనిల్, వేమారెడ్డి, రాజు, వికాస్ రెడ్డి, సాయికిరణ్ , పోశెట్టి, మక్కయ్య, లక్ష్మణ్ , రాజు, మహేష్ ,అరవింద్, శ్రీను, శశాంక్, సావిత్రి , లక్ష్మి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాజపాయ్ జన్మదిన వేడుకలు

**ఎర్గట్ల ప్రభాతవార్త డిసెంబర్ 25 :**

మండలంలోని గుమ్మిరియాలులో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపాయ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ.... అటల్ బిహారీ వాజపాయ్ ప్రధానమంత్రిగా ఉండి కూడా స్వంత ఇల్లు లేకుండా జీవించిన మహానుభావుడు. ఈ జీవితం,ఈ దేహం దేశానికి అంకితం అని,సర్వస్వం సమర్పణం చేసిన మహనీయుడు. ప్రతీ ఒక్క పౌరుడు అటల్ బిహారీ వాజపాయ్ ఆశయాల కొరకు పాటుపడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు,ఏలేటి ,నారాయణ రెడ్డి, ఎంపీటీసీ బొల్లి శంకర్ , రాజారెడ్డి, దత్తు,కిషోర్, రాజేందర్,పుదూరి రాజు,సామ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.